www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 7 మార్చి 2023

5

కాకినాడ

జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెద్దాపురం

కాకినాడ జిల్లా పరిధిలోని పెద్దాపురం, కరప, తుని లలో నిర్వహిస్తున్న జ్యోతిరావు పూలే వెనకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ నాలుగో తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎర్నెస్ట్ ఒక ప్రకటనలో తెలిపారు. 1-9-2012 నుండి 31-8-2014 మధ్యలో పుట్టిన బీసీ అభ్యర్థులు, 1-9-2010 నుంచి 31-9-2014 మధ్య పుట్టిన ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు 2021-22, 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3, 4 తరగతులు చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. జిల్లా వారీ రాత పరీక్షలో ఎంపిక చేసిన విద్యార్థులకు పాఠశాలలు కేటాయిస్తారన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలు

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమం, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పెదమల్లా పురం, తుని, సామర్లకోట, రాఘవపట్నం, పాండవులపాలెం అదేవిధంగా కాకినాడ, దివిలి, తుని, ఏలేశ్వరం ప్రాంతాల్లో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలు, కళాశాలల వసతి గృహాలకు కాంపౌండ్ వాల్, విద్యుత్, అదనపు తరగతి గదులు, బాలికలకు మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నిచర్, ఉపాధ్యాయులు, తొలిదశలో మనబడి, నాడు-నేడులో చేపట్టిన పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. కలెక్టర్ కృతికా మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లోని బాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పాఠశాలలు, కళాశాలల వసతి గృహాల్లో అత్యవసర నిర్మాణ పనులకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే నిధులు మంజూరు చేసిన రాఘవపట్నం పాఠశాల పనులు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు గిరిజన సంక్షేమ అధికారి ఎ.విజయశాంతి, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈఈ వి.లక్ష్మణ రెడ్డి, డీఈ కె.వెంకటరాజు, ఆయా పాఠశాలల, హెచ్‌ఎంలు, కళాశాలల ప్రిన్సిపాల్‌లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఏమాత్రం ఉపేక్షించేది లేదని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఏడవ డివిజన్ పరిధిలోని పోస్టల్ కాలనీ, మార్కెట్, రేచర్ల పేట ప్రాంతాలలో పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడక్కడ చెత్త పేరుకుపోవడం పై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. . ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమైన పారిశుద్ధ్య నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ఆ దిశగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు ప్రత్యేక దష్టి పెట్టాలని కోరారు. అదే సమయంలో ప్రజలు కూడా ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు మాత్రమే చెత్తను ఇవ్వాలని స్పష్టం చేశారు. చెత్తను రోడ్ల పైన, డ్రైనేజీలలోను వేస్తే చర్యలు తప్పవన్నారు. హూపర్ టిప్పర్ వాహనాల ద్వారా చెత్తను తరలిస్తున్న విధానాన్ని పర్యవేక్షించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'సంక్షేమం'పై చిన్నచూపు

- మెనూ చార్జీలను స్వల్పంగా పెంచిన ప్రభుత్వం
- జూన్ నుంచి అమలు
- పెంపు సరిపోదంటున్న వసతి గృహ అధికారులు
- విద్యార్థులకు పోషకాహారం ప్రశ్నార్థకం

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

బడుగు, బలహీన వర్గాల పిల్లల సంక్షేమం కోసం కషి చేస్తున్నామని చెప్పుకొస్తున్న వైసిపి ప్రభుత్వం వారికి పోషకాహారం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. గత నాలుగేళ్లుగా మెస్ చార్జీలను పెంచకుండా ఊరిస్తూ వస్తున్న సర్కారు ఇటీవల స్వల్పంగా మాత్రమే మెస్ చార్జీలను పెంచి చేతులు దులుపుకుంది. వీటిని వచ్చే జూన్ 1 నుంచి అమలు చేయనుంది. 3 నుంచి 10వ తరగతి వరకూ రోజుకి రూ.5, ఇంటర్ ఆపై విద్యను అభ్యసిస్తున్న వారికి రూ.6.70 పెంచింది. ప్రస్తుతం పెరిగిన ధరల ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన మెనూతో పిల్లలకు భోజనం పెట్టాలంటే రూ.65 నుంచి రూ.70 వరకూ ఖర్చు అవుతుంది. ప్రభుత్వం పెంచినది స్వల్పంగా ఉండడంతో విద్యార్థులకు పౌష్టికాహారం ప్రశ్నార్థకంగా మారనుంది.

కాకినాడ జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 22 పోస్ట్ మెట్రిక్, 12 ప్రీ మెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో సుమారు 4వేల మంది పిల్లలు ఏటా చేరుతున్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 17 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 1058 మంది, 23 ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో 1048 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. 3 నుంచి 4వ తరగతి పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు రూ.1000, 5 నుంచి 10వ తరగతి వాళ్ళకు రూ.1250, కళాశాల హాస్టళ్ల విద్యార్థులకు రూ.1400 మెనూ ఛార్జీలుగా ప్రభుత్వం అందజేస్తోంది. నాలుగేళ్ల తర్వాత ఇక నుంచి 3 నుంచి 4 వరకూ రూ.1150, ఐదు నుంచి 10 వరకూ రూ.1400, కళాశాల హాస్టళ్ల విద్యార్థులకు రూ.1600 అంద జేయనున్నారు. ఉదయం ఉడికించిన గుడ్డు, పాలు, అల్పాహారం, సాయంత్రం బెల్లం కలిపిన రాగి అంబలి, బెల్లం చెక్కీలు, రాత్రి ఆకుకూర పప్పు, కూరతో భోజనం, అరటి పండు, మజ్జిగ, వారంలో ఆరు రోజులు గుడ్డు, మూడు రోజులు చికెన్ అందించాలి. అయితే పెరిగిన ధరల ప్రకారం ఒక్కొక్కరిపై రూ.1950 నుంచి 2,100 పైగా ఖర్చు అవుతోందని వార్డెన్లు తెలిపారు.

పెరుగుతున్న నిత్యావసరాల ధరలు

బహిరంగ మార్కెట్లో నిత్యవసరాల ధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారమే ఆహారం అందివ్వాలంటే అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టిఫిన్ తినాలంటే రూ.30 నుంచి 50 ఖర్చు చేయాలి. భోజనానికి రూ.100 మించి ఉంటోంది. కనీసం టీ తాగాలన్నా రూ.10 వెచ్చించాలి. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు రోజూ ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం, సెలవు రోజుల్లో మధ్యాహ్న భోజనం కలిపి ఒక్కొక్కరికీ రూ.38 నుంచి 53 మాత్రమే ఇస్తున్నారు. పెరుగుతోన్న నిత్యావసర సరకుల ధరలతో వసతి గృహాలను నిర్వహించడం సాధ్యం కావడం లేదని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేకపోతున్నామని వార్డెన్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్వల్ప పెంపు సరికాదు

నానాటికీ నిత్యవసరాల ధరలు విపరీతంగా పెరుగుతుంటే ప్రభుత్వం స్వల్పంగా మాత్రమే మెనూ చార్జీలను పెంచి చేతులు దులుపుకోవడం సరికాదు. ఇప్పుడు ఇస్తున్న మెనూ ఛార్జీల ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా పునరాలోచించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను అందివ్వాలి.

ఎం. గంగా సూరిబాబు, ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి

హాస్టల్లో భోజనాలు చేస్తున్న విద్యార్థినులు (ఫైల్)

శిక్షణా తరగతులలో ప్రసంగిస్తున్న రాజ్‌కుమార్

సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

ప్రజాశక్తి - పెద్దాపురం

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కాకినాడ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ అన్నారు. స్థానిక వరహాలయ్య పేటలోని యాసలపు సూర్యారావు భవనంలో సోమవారం ప్రారంభమైన భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకత్వ శిక్షణా తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించు కున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి నిర్మాణ రంగంలోని అన్ని విభాగాల కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.

ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కంస్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి రూ 450 కోట్లు తమ సొంత పథకాలకు దారి మళ్ళించారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తన సంక్షేమ పథకాలకు రూ.430 కోట్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.450 కోట్లు దారి మళ్లించి భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేశారన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్తిరాజు మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే ఈ శిక్షణా తరగతులలో ప్రతి ఒక్కరు కార్మిక హక్కులు,కార్మిక చట్టాలు, కార్మికుల ఐక్యత వంటి వాటిపై అవగాహన పెంచుకోవాల న్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు మతోన్మాదంతో పాలన సాగిస్తోందన్నారు. రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు, బిజెపితో ఉన్న జనసేన పవన్ కళ్యాణ్‌లు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించకుండా వాటికి మద్దతు పలుకుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు ప్రభుత్వ బిక్ష కాదని, అవి కార్మికుల హక్కు అని వాటిని సాధించుకునేందుకు కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి మండల కళాకారులు రొంగల వీర్రాజు, దారపురెడ్డి కృష్ణ, దారపురెడ్డి సత్యనారాయణ, మహాపాతిన రాంబాబుల బృందం కార్మిక ఉద్యమ గీతాలను ఆలపించి కార్మికులను ఉత్తేజితులను చేశారు. కార్యక్రమంలో ఆకుల సత్య నారాయణ, ప్రకృతి ఈశ్వరరావు,టి వెంకటరమణ, టీ జీవా, జి.వెంకటరమణ,కే సత్యనారాయణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రసాయనాలు వద్దు... సేంద్రియ ఎరువులే ముద్దు

ప్రజాశక్తి- కరప

రసాయన ఎరువులు వద్దు సేంద్రియ ఎరువులు ముద్దు అనే నినాదంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరుస్తూ సోమవారం కరప గ్రామ పంచాయతీ నుండి మెయిన్ రోడ్డు మీదుగా ఎంటి ధనలక్ష్మి, పిఆర్పీ గొంతమ్మ, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతిలోహిదాస్ ప్రారంభించారు. ఎంటి ధనలక్ష్మి మాట్లాడుతూ 30 రకాల విత్తనాలను కలిపి మూడవ పంటగా భూమిలో విత్తినట్లయితే భూమికి సూక్ష్మ ధాతువులు, కర్బన పదార్థాలు, భూసారం, మిత్ర పురుగులు అభివద్ధి చెంది వ్యవసాయంలో దిగుబడితోపాటు, పోషక విలువలతో కూడిన ఆహార ధాన్యాలు పండించవచ్చని వివరించారు. ప్రతి ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ ఉండేలా మహిళలు శ్రద్ధ చూపాలని కోరారు. కార్యక్రమంలోని హెచ్ఎం లీలా మనోహర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరుపుల రాజాకు నివాళి

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని ములగపూడిలో సోమవారం టిడిపి మండల అధ్యక్షులు తమరాన సత్యనారాయణ. గాడి రాంబాబు, సోమ రౌతు చంద్రమౌళి, పైల రామకృష్ణ, లెక్కల రాము తదితరుల ఆధ్వర్యంలో వరుపుల రాజా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజా మరణం తమకు తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.

పత్తిగొంది శివారు పంట కాలవ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

ఆక్వా చెరువుల అక్రమ తవ్వకాలు ఆపాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మండలం పి. మల్లవరం పంచాయతీ పత్తి గొంది శివారు మూడు తూరల పంట కాలువపై ఆక్వా చెరువుల అక్రమ తవ్వకాలు వెంటనే ఆపాలని స్థానిక రైతులు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతు జక్కా వీరభద్రరావు మాట్లాడుతూ మాకు ఇదే చెరువు పక్కన ఏడు ఎకరాల పంట భూమి ఉందని, మా పంట భూముల పక్కన దేగల పెదబాబు అనే రైతు రెండు ఎకరాల్లో అక్రమంగా ఆక్వాచెరువు తవ్వుతున్నారన్నారు. గతంలో రైతు పెదబాబు మా పంట పొలం పక్కన ఆక్వా చెరువు తవడం వల్ల రెండు ఎకరాలు బీడు భూమిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మరో రెండు ఎకరాల్లో చెరువు సాగు చేస్తే మాకు మరింత నష్టం వాటిల్లుతుందని, వెంటనే చెరువు తవ్వకాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనకు సిపిఎం నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వల్లు రాజబాబు మద్దతు తెలుపుతూ అక్రమ ఆక్వా చెరువులు నిలుపుదల చేయాల న్నారు. ఉదయం జిల్లా కలెక్టర్‌కు రైతులు వినతిపత్రం అందించా రని, అనంతరం తాళ్లరేవు తహశీల్దార్‌కు, మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారని నాయకులు తెలిపారు. కార్యక్ర మంలో రైతులు జక్కు సూర్యనారాయణ, మొగలతుర్తి శ్రీనివాస్, మందపల్లి రాంబాబు, దంగేటి విఘ్నేశ్వరరావు, మేడిశెట్టి సత్యనారాయణ, పంపన నాగేశ్వరరావు, బుడితి రామకృష్ణ, అనుసూరి సత్య నారాయణ తదితర రైతులు పాల్గొన్నారు.

అధికారులు లేక ఖాళీ కుర్చీలతో సోమవారం గండేపల్లి మండల స్పందన కార్యక్రమం

స్పందనకు అధికారులు దూరం

గండేపల్లిలో ఫీల్డ్‌కు వెళ్లారన్న సాకులు - సమయపాలన లేని అధికారులు - వెలవెలబోయిన సమస్యపరిష్కార వేదిక

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా సమస్య పరిష్కారం కోసం ప్రతి సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన గ్రీవెన్స్‌కు కొంత మంది అధికారులు సమయపాలన లేకుండా ఇష్టానుసారం వస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సోమవారం ఉదయం 11 గంటల సమయం అయినప్పటికీ తహశీల్దార్ చిన్నారావు, ఏపీఎం సన్యాసిరావు, వెటర్నరీ డాక్టర్ సుప్రియ తప్ప మరి ఏ అధికారి ప్రజా సమస్యల పరిష్కార స్పందన కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో గ్రీవెన్స్ వెలవెలబోయింది. ప్రజలు ఇబ్బంది పడకుండా తమ సమస్యలు తెలుపుకునేందుకు వీలుగా సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పలు సోమవారాలు నెలకు ఒక్క మండల కార్యాలయంలో స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అయితే ఇక్కడ దానికి విరుద్ధంగా మండల స్థాయి స్పందన కార్యక్రమాలకు కనీసం మండల స్థాయి సంబంధిత అధికారులు హాజరుకాకపోవడంపై అర్జీదారులు బాహాటంగానే విమర్శిస్తు న్నారు. దీని వల్ల తాము అర్జీలు ఇచ్చినప్పటికీ తమ సమస్యల పరిష్కారానికి ఆయా సంబంధిత అధికారులు లేకపోవడంతో అర్జీలు అర్జీలుగానే ఉండిపోయి సమస్యకు పరిష్కారం దొరకక అర్జీదారులు వెనుదిరిగిపోతున్నారు. దీనిపై కార్యాలయంలో సంబంధిత సిబ్బందిని ఎప్పుడు వస్తారని అడగగా ఫీల్డ్‌లో ఉన్నారు కొంత టైం పడుతుందని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని ఎప్పుడు వచ్చినా ఆయా సంబంధిత అధికారులు అక్కడికి వెళ్లారు ఇక్కడకు వెళ్లారని చెప్పడం జరుగుతోందని అర్జీదారులు తెలుపు తున్నారు. దీంతో దిక్కు తోచక దూరమైనా భారమైనా తిరిగి జిల్లా స్థాయి స్పందనకే వెళ్లాల్సి వస్తోందని అర్జీదారులు వాపోతున్నారు. దీనిపై కలెక్టర్ కృతికా శుక్లా దృష్టి పెట్టి కనీసం సోమవారం స్పందన కార్యక్రమానికైనా మండల స్థాయి అధికారులు సాకులు చెప్పకుండా హాజరయి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ను అర్జీదారులు వేడుకొంటున్నారు.

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

స్పందనకు 294 అర్జీలు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను సంతప్తికరంగా ఉండేలా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.కతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా... జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డి, జడ్‌పి సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీతలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి మొత్తం 294 అర్జీలు వచ్చాయి. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులకు మార్గనిర్దేశనం చేస్తూ అర్జీలు పరిష్కారమయ్యేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారుల నుండి సమస్యలు వింటున్న ఎస్పీ రవీంద్రనాథ్ బాబు

పోలీస్ స్పందనకు 69 అర్జీలు

కాకినాడ కార్పొరేషన్ : కాకినాడ పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ స్పందనకు జిల్లా నలుమూలల నుంచి 69 అర్జీలు వచ్చాయని ఎస్‌పి తెలిపారు. మహిళల నుంచి 38, పురుషుల నుంచి 31 వచ్చాయని, కుటుంబ తగాదాలు, సివిల్ వివాదాలతో పాటుగా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందాయని, అర్జిదారులకు సమస్యల పరిష్కారానికి క్రింది స్థాయిలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్‌పి పి శ్రీనివాస్, డిఎస్‌పి పి.మురళీకష్ణారెడ్డి, కాకినాడ నగర సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు...

ప్రజలు తమ ప్రాంతాల్లోని స్థానిక సమస్యలను తమ పరిధిలోని సచివాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏ సీ) సిహెచ్ నాగ నరసింహారావు అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏ సీ) సిహెచ్ నాగ నరసింహారావు స్వీకరించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అక్కడే ఉన్న అధికారులను కోరారు. సచివాలయాలలో ఇచ్చిన అర్జీలకు కూడా సమాన ప్రాధాన్యత ఉంటుందని, నిర్ణీత వ్యవధిలో కూడా పరిష్కారమవు తాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

- అంతర్జాతీయ మహిళాదినోత్సవ సభలో వక్తలు

ప్రజాశక్తి - కాకినాడ

కౌమార దశలో బాలికలు టెక్నాలజీని తమ వ్యక్తిగత, సామాజిక భద్రతకు వినియోగించుకోవాలని, మనోధైరం పెంపొందించుకోవాలని రంగరాయ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.శైలజ అన్నారు. జన విజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎ.ఎస్.డి.గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అనంతలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా డాక్టర్ కె.శైలజ మహిళల వ్యక్తిగత, సామాజిక భద్రత అంశంపై వివరించారు. సమత కన్వీనర్ చల్లా ఉమా మంగతాయారు మహిళా సాధికారత పై పాటలు పాడి చైతన్యం కలిగించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కె.ఎం.ఎం.ఆర్.ప్రసాద్ శాస్త్రీయ దృక్పథంతో మహిళలు మెలుగుతూ, తమ హక్కులను సాధించుకో వాలని వివరించారు. వేదిక నగర శాఖ అధ్యక్షులు డాక్టర్ ఆలపాటి శ్రీనివాసరావు మహిళలకు రాజ్యాంగ హక్కులను గురించి వివరించారు. డాక్టర్ సువర్చల, డాక్టర్ ఝాన్సీ లక్ష్మీ, వేదిక విద్యా విభాగం జిల్లా కన్వీనర్ కష్ణ శ్రీ, డి.పద్మనాభం, మల్లికార్జున శర్మ తదితరులు సభలో మహిళా సాధికారతపై మాట్లాడారు. అనంతరం బాలికలకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీరామారావు వందన సమర్పణ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎంసి అసోసియేట్ ప్రొఫెసర్ శైలజ

ఎర్రవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది, శ్రీకళాశాల సిబ్బంది

మహిళ ఆరోగ్యం సమాజానికి సురక్ష

ఏలేశ్వరం: ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా ఉన్ననాడు సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఎర్రవరం సర్పంచ్ బిశెట్టి అప్పలరాజు అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎర్రవరం శ్రీ సూర్య కళాశాల, వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ పురుష అసమానతలు తొలగించేందుకు రూపొందించిన యాక్ట్ 1994పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నీరుకొండ సత్యనారాయణ, రామిశెట్టి వెంకటరమణ, వైద్య విస్తరణ అధికారి కె భాస్కర రావు, గ్రామ కార్యదర్శి రాజన్ రాజు, ఆరోగ్య సిబ్బంది బి రాజేంద్రప్రసాద్ టి రాజామణి విద్యార్థినులు ఉన్నారు.

కాకినాడ ధర్నా చౌక్ వద్ద నిరసన తెలుపుతున్న లారీ డ్రైవర్లు, వర్కర్లు

మాకు పని కల్పించండి...

-పెద్దాపురం లారీ యూనియన్ డ్రైవర్లు, కూలీల ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పెద్దాపురం పరిధిలోని పరిశ్రమల నుండి ఎగుమతి అవకాశాలు కల్పించ కుండా, పని లేకుండా చేస్తున్న పెద్దాపురంలో ఓ రైస్ మిల్ అధినేత ఇబ్బందులకు గురిచేస్తూ తమకు పని లేకుండా చేస్తున్నారని, పెద్దాపురం లారీ యజమానుల సంఘ ప్రతినిధులు సోమవారం కాకినాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మారిశెట్టి రామాంజనేయులు, నడిపూడి రమణ మాట్లాడుతూ పెద్దాపురం పరిసర ప్రాంతాలలోని పరిశ్రమలు తమ లారీ యూనియన్‌ను పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. గతంలో ఉన్న యూనియన్ నియంతత్వ పోకడలతో న్యాయం జరగక, తాము కొత్త సంఘం ఏర్పాటు చేసుకున్నామని, లలితా ఇండస్ట్రీ అధినేత మట్టే శ్రీనివాస్ వ్యక్తిగత స్వార్థంతో తమను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తమ సంఘంలో 16మంది సభ్యులు,70మంది డ్రైవర్లు, క్లీనర్లు, 30లారీలతో లోడ్ లేకుండా ఉన్నామని తెలిపారు. జిల్లా అధికారుల తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో డ్రైవర్లు, క్లినర్లు, లారీ యజమానులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఏటట్టా సూత్తావ్.. తలుపులు మూసేశారు.. వెనక్కి పోదాం పద..!!

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని అఫీషియల్ కాలనీలో ఫిబ్రవరి 26న పోసిన వీరబాబు ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితులను సోమవారం అరెస్ట్ చేశారు. వీరబాబు కుటుంబ సభ్యులు కాకినాడ ఆసుపత్రికి వెళ్లిన సమయంలో తాళాలు పగలగొట్టి ఇంట్లో 32 కాసులు బంగారం రూ.2.5 లక్షలు నగదు అపహరించినట్లు తెలిపారు. ఏలూరు జిల్లా ధర్మాజీ గూడెంకు చెందిన చింతలపూడి జస్వంత్ ఖమ్మం జిల్లా మధిర గ్రామానికి చెందిన చందగోని నాగరిపువతి బాబును నేరస్థులుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. డిఎస్‌పి బాలచంద్రారెడ్డి, సిఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ సురేష్ బాబు కేసు దర్యాప్తు చేశారు.

అదృశ్యమైన చిన్నారి మృతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

కనిపించడం లేదనుకున్న చిన్నారి విగత జీవిగా కనిపించడంతో కన్న తల్లిదండ్రుల కడుపుకోత మిగిల్చింది. వడ్డూరుకు చెందిన కట్టా లోక్యశ్రీ (3) ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ ఆదివారం కాలువలో పడి మతి చెందింది. చిన్నారి కనబడటం లేదని తల్లిదండ్రులు వెంకట శ్రీనివాస్, ఉమా కృష్ణవేణి ఆందోళన చెందారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో గాలించారు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. పాప ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. సోమవారం ఉదయం చిన్నారి లోక్యశ్రీ విగతజీవిగా కాలువలో కనబడటంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు.

బస్సు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

చిన్నాయిగూడెంలో సోమవారం ఆర్‌టిసి బస్సు ఢీకొని ఒక వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. కోరుమామిడికి చెందిన దుర్గమ్మ ఆర్‌టిసి బస్సు ఎక్కింది. మధ్యలో టిఫిన్ తెచ్చుకోవడం కోసం బస్సు దిగగా ఆమె బస్సు దిగడం గమనించని డ్రైవర్ బస్సు ముందుకి పోనివ్వడంతో బస్సు చక్రం ఆమె కాళ్లపై నుంచి వెళ్లిపోయింది. దీంతో ఆమె రెండు కాళ్లు విరిగి పోయాయి. స్థానికులు ఆమెను కారులో రాజమహేంద్రవరం తరలించారు.

గోదావరిలో గల్లంతైన యువకుడు మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గోదావరి నదిలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు గల్లంతై యువకుడు మతి చెందిన సంఘటన మండలంలోని వద్దిపర్రు వద్ద చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన సమ్మింగి శివ (24) ఆదివారం తన స్నేహితులతో బయటకు వెళ్తున్నానని తల్లితో చెప్పాడు. వద్దిపర్రు శివారు వద్ద గౌతమి గోదావరి నదిలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు ఈ విషయాన్ని స్నేహితుడు ప్రసాద్ తల్లికి చెప్పగా కుటుంబ సభ్యులు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం సాయంత్రం గల్లంతయిన సమీపంలోని మతదేహం లభ్యం అయింది. పోస్ట్‌మార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సిహెచ్. సుధాకర్ తెలిపారు.

చెరువులో పడి పిఇటి మరణం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని పడమర ఖండ్రిక గ్రామానికి చెందిన పిఇటి కాయల రాంచంద్ (47) మద్యం మత్తులో చెరువులో పడి సోమవారం మతి చెందినట్లు అంగర ఎస్ఐ బి.చంటి తెలిపారు. ఆలమూరు మండలం సందిపూడి జెడిపి ఉన్నత పాఠశాలలో రాంచంద్ పిఇటిగా పని చేస్తున్నాడు. మద్యానికి బానిసైన రాంచంద్ ఈ నెల 5న బయటికి వెళ్లి సోమవారం మధ్యాహ్నం అంగర చెరువులో శవంగా కనిపించినట్లు అతని సోదరుడు గంగరాజు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రూ.8 లక్షల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడలో విజిలెన్స్ శాఖ సోమవారం నిర్వహించిన దాడుల్లో 121 బస్తాల్లో తరలిస్తున్న సుమారు రూ.8.12 లక్షల విలువైన 5.30 టన్నుల రేషన్ బియ్యాన్ని సోమవారం సీజ్ చేశారు. ఎంఎస్ఒ సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం ముందస్తు సమాచారంతో జిల్లా విజిలెన్స్ ఎస్‌పి ఆదేశాల మేరకు విజిలెన్స్ సిఐ టి.శ్రీనివాస్, తహసీల్దార్ బి.పి.శెట్టి ఆధ్వర్యంలో అధికారులు బందం దాడి చేసి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని మండపేటలోని గోదాముకు తరలించినట్లు తెలిపారు. బియ్యం రవాణా చేస్తున్న వ్యానును సీజ్ చేసి ఆలమూరు పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ శివ ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాన్ ఢీకొని యువతి మృత్యువాత

ప్రజాశక్తి - కోటనందూరు

కోటనందూరు ప్రధాన రహదారిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువతి మృతి చెందింది. స్థానిక ఎస్ఐ స్వామినాయుడు తెలిపిన వివరాల మేరకు కాదా బాబూరావు, దోషం జ్యోతి సోమవారం బైకుపై నర్సీపట్నం వెళ్లారు. తిరిగి అదే బైకుపై జ్యోతి స్వగ్రామమైన కాకినాడలోని జగన్నాధపురానికి బయలుదేరారు. వారు కోటనందూరు వచ్చేసరికి ప్రధానరహదారిపై పార్శిల్‌వ్యాన్ ఢీకోంది. ఈ ప్రమాదంలో జ్యోతి(21) అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని ఎస్ఐ స్వామి నాయుడు తెలిపారు. ఈ ప్రమాదం అనంతరం యువకుడు పరారయ్యాడని తెలిపారు. దర్యాప్తు జరుగుతుందన్నారు.

లాలిత్యను అభినందిస్తున్న కలెక్టర్

యూత్ ఫెస్టివల్‌కు లక్ష్మీ లాలిత్య

ప్రజాశక్తి-ధవళేశ్వరం

జాతీయ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్-2023కు గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీకి చెందిన లక్ష్మీ లాలిత్య రాష్ట్రం తరపున ఎంపికవడం అభినందనీయమని కలెక్టర్ మాధవీలత అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబరులో ఢిల్లీలో సెంట్రల్ హాల్ ఆఫ్ పార్లమెంట్‌లో పాల్గొని ప్రశంసాపత్రాన్ని అందుకున్న లక్ష్మీలాలిత్య కలెక్టర్ మాధవీలత అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ యండి.ధనరాజు, ఎన్ఎస్ఎస్ పిఒ మీరాలక్ష్మి ఉన్నారు.

హోమియో డాక్టర్ మాధవిని సన్మానిస్తున్న న్యాయవాదులు

దివిలిలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.శ్యామ్ కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.బి.జబ్బిమ్మా ఆదేశాల మేరకు సోమవారం పెద్దాపురం మండలం దివిలి గ్రామ సచివాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయవాది మడికి రాంబాబు లోక్ అదాలత్‌ల వల్ల సత్వర న్యాయ పరిష్కారం, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలపై వివరించారు. కామేశ్వరావు లింగ నిర్ధారణ చట్టాలపై వివరించారు. అత్తిలి ప్రభాకర్ విద్యా హక్కు చట్టంపై వివరించారు. ఎస్ దుర్గారావు మోటార్ వెహికల్ చట్టంపై వివరించారు. బి విజయలక్ష్మి మహిళా చట్టాలపై వివరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ గ్రామంలోని హోమియో డాక్టర్ పి.మాధవిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంకే శ్రీను, ఎంపిటిసి గుండె పల్లి వీరభద్రం, గ్రామ పెద్దలు ఎన్ బాబ్జి రావు,పారా లీగల్ వాలంటీర్లు నూతలపాటి అప్పలకొండ, సూర్యనారాయణ మూర్తి, కెవివి లక్ష్మి, కె.నాని బాబు, ఎం చంద్రరావు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ పి.వీరమణికంఠ పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

పాశక సత్తమ్మ కాలనీ లోని 3, 29 వార్డుల సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు సోమవారం వినియోగదారుల చట్టంపై నిర్వహించిన సదస్సులో సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్య నారాయణ మూర్తి మాట్లాడుతూ వినియోగ దారులు కొన్న ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలన్నారు. వస్తువు కొనుగోలులో మోసానికి గురైనట్లు గుర్తిస్తే జిల్లా వినియోగదారుల పోరానికి ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చన్నారు. అనంతరం వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించే మ్యాగజైన్స్ పంపిణీ చేశారు. సదస్సులో సచివాలయం కార్యదర్శి వి కన్నప రెడ్డి ,వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం భాస్కర్ రావు,కేవీవి లక్ష్మి,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విసి ప్రసాదరాజు, విద్యార్థులు

టెక్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్టియుకె ప్రాంగణంలో సోమవారం విసి పేషీలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీలలో నిర్వహించనున్న ఎన్ కర్సో-2కె23 టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్, బ్రోచర్, వెబ్‌సైట్‌ను ఉపకులపతి జివిఆర్.ప్రసాదరాజు ప్రారంభించారు. వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ ఈ నెల 18, 19 తేదీ లలో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎన కర్సో టెక్నికల్ ఫెస్ట్‌కు జెఎన్‌టియుకె, అనుబంధ కళాశాలలతో పాటు వివిధ యూని వర్శిటీలు, కళాశాలల నుండి విద్యార్థులు హాజరవుతారన్నారు. ఈ ఫెస్ట్‌లో భాగంగా వర్క్ షాప్ ఈవెంట్స్, విద్యార్థుల నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, వినూత్న ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఐఐటి బాంబే సహకారంతో విద్యార్థుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. www.encurso2k23.com వెబ్సైట్ ఆసక్తి గల విద్యార్థులు ద్వారా రిజిస్టర్ కావాలని ఉపకులపతి సూచించారు. ఈఈఈ విభాగాధిపతి కె.రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్ కళాశాల షాపింగ్ కాంప్లెక్స్ పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కళాశాల ఎదురుగా నిర్మితమవుతున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను సోమవారం కళాశాల పూర్వ విద్యార్థి, ప్రధాన దాత శ్రీలలిత ఇండస్ట్రీస్ అధినేత మట్టే సత్యప్రసాద్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ టి.వీరయ్య చౌదరి, కళాశాల కరస్పాండెంట్ జాస్తి రమేష్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ని కంటి వైద్య శిబిరంలో రాజానగరం జిఎస్ఎల్ సిబ్బంది వైద్య సేవలు అందించారు. యన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ ఏబివి ప్రసాద్ మాట్లాడుతూ శిబిరంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఎం.హిమజ, పి.పార్థులు 100 మందికి పరీక్షలు చేసి మందులు కళ్లజోళ్ళు ఉచితంగా అందజేశారన్నారు. మరో 11మందిని ఐఓఎల్ ఆపరేషన్ నిమిత్తం ఆస్పత్రికి తరలించామన్నారు. తూమురోతు గురవయ్య, కందుల ప్రభాకర్, లయన్స్ సభ్యులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు స్వీకారం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం ఖాళీ అయిన వి.కె.రాయపురం-2 ఎం.పి.టి.సి స్థానానికి ఎన్నిక నిమిత్తం ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం పోలింగ్ స్టేషన్ లిస్టును సోమవారం సామర్లకోట ఎంపిడిఒ డి.శ్రీ లలిత ప్రకటించారు. వీకే రాయపురం, బోయిన పుడి గ్రామాల్లో మూడు పోలింగ్ పోలింగ్ కేంద్రాలు వివరాలు ప్రకటించారు. ఈ నెల 7వ తేదీన రాజకీయ పార్టీ నాయకులను సమావేశ పరచి, అభ్యంత రాలు స్వీకరించి, 9వ తేదీన వాటిని పరిష్కరించి, 10 వ తేదీన తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం సిఇఒకు పంపను న్నట్లు నోటిఫికేషన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయం ఏఒ వి.వీర సాయి బాబు, గ్రామ కార్యదర్శుల పాల్గొన్నారు.

నోటికేషన్ ను ప్రదర్శిస్తున్న ఎంపిడిఒ శ్రీ లలిత

యానాం వార్తలు

కన్నుల పండువగా మీసాల వెంకన్న రథయాత్ర

ప్రజాశక్తి - యానాం

యానాం (మీసాల వెంకన్న కళ్యాణ మహోత్సవాలలో భాగంగా సోమవారం రథయాత్ర కన్నుల పండుగా కశిరెడ్డి వెంకట కష్ణయ్య,సత్య వీర వెంకన్న, యర్రా లక్ష్మణరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు సోదరుల ఆధ్వర్యంలో ఈ యాత్రను నిర్వహించారు. సాయంత్రం 4.40 గంటలకు ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఏఒ మునిస్వామి, ఎస్పి రఘునాయిగన్, ఈఒ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ కె.రామకృష్ణ తదితరులు రథం వద్ద విశేష పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిమంది స్వామి రథాన్ని లాగుతూ ముందుకు కదిలించారు. మేళతాళాలతో భాజా భజంత్రీల మధ్య రథయాత్ర చిన్న సెంటర్ నుంచి బయలుదేరి పిల్లారాయ వీధి మీదుగా కొత్త బస్టాండ్ వద్దకు చేరుకుంది. ఎస్‌పి రఘునాయిగన్ ఆధ్వర్యంలో ఎస్ఐలు శేరు నూకరాజు, కట్టా సుబ్బరాజు,పువ్వల వీరభద్ర స్వామి టీంలతో భారీ బందో బస్తు నిర్వహించారు. కొత్త బస్టాండ్‌లో స్వామివారి తీర్థం సంద ర్భంగా జనంతో ఆ ప్రాంత మంతా కిక్కిరిసిపోయింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి నాయకులు ఎంఎల్‌సిలు తోట త్రిమూర్తులు, కర్రి పద్మశ్రీ, రాగిరెడ్డి దీప్తి, సుంకర పావని పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఎ అశోక్, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఆర్ఎఒ మునిస్వామి

గృహ నిర్మాణాలకు రూ.95.70 లక్షల సహాయం

నియోజకవర్గ పరిధిలో పుదుచ్చేరి మురికివాడల అభివృద్ధి పథకం ద్వారా చేపడుతున్న గృహ నిర్మాణాలకు రూ.95 లక్షల 70 వేలను 78 మంది లబ్దిదారులకు ఆర్థిక సహాయ చెక్కులను సోమవారం ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అందజేశారు. ప్రభుత్వ అతిథిగృహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొదటి వాయిదా 11 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్షా 20వేలు చొప్పున రూ.13లక్షల 20 వేలు, రెండో వాయిదా 27మంది లబ్దిదారులకు రూ.లక్షా 60వేలు చొప్పున రూ.43లక్షల 20 వేలు, మూడో వాయిదా మొత్తం 40 మంది లబ్దిదారులకు రూ.70వేలు చొప్పున 23 మందికి రూ.16 లక్షలు 10వేలు, 13 మందికి రూ.లక్షా ఇరవైవేలు చొప్పున రూ.15లక్షల 60వేలు, నలుగురికి రూ.లక్షా 90వేలు చొప్పున రు.7లక్షల 60 వేలు చెక్కులను అందజేశారు. మొత్తం రూ.95.70లక్షల సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, మురికివాడల అభివృద్ధి పథకం అధికారులు పాల్గొన్నారు.

కొబ్బరి రైతులకు ప్రోత్సాహకాల పంపిణీ

సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ కాంప్లెక్స్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ ఫార్మర్స్ వెల్ఫేర్, అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ) ఆధ్వర్యంలో కొబ్బరి రైతులకు ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కొబ్బరి రైతులకు ఆర్థికసహాయం రూ.5 లక్షల 4 వేల480 చెక్కులను ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి ,డిడి గణేషన్, వ్యవసాయాధికారి జోగిరాజు, ఖాన్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ అశోక్, ఆర్ఎఒ మునిస్వామి

ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఉచిత, నిర్బంధ విద్య హక్కు చట్టం కింద, ప్రయివేటు, అన్ ఎయిడెడ్ పాఠశాల ల్లో 2023-24 విద్య సంవత్సరంలో ఒకటవ తరగతి లో ప్రవేశాల కొరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 4 న నోటిఫికేషన్ జారీ చేసినట్టు ఎంఇఒ వై.శివరామ కృష్ణయ్య సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. విద్య హక్కు చట్టం నిబంధనలు ప్రకారం ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను కేటాయిస్తూ జీవో విడదల చేసినట్లు జిల్లా విద్యా శాఖాధికారి కెఎన్‌విఎస్ అన్నపూర్ణ తెలిపారన్నారు. ఇందులో భాగంగా సమాజంలో ప్రతికూల పరిస్థితుల ఏదోర్కుంటున్న వర్గాలకు చెందిన వారు అనగా అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధిత పిల్లలు, దివ్యాంగుల కోసం 5 శాతం, ఎస్‌సిలకు 10 శాతం, ఎస్‌టిలకు 4 శాతం, బలహీన వర్గాలకు (బీసీ, మైనారిటీ, ఓసీ) చెందిన పిల్లలకు 6 శాతం సీట్లు కేటాయించినట్టు తెలిపారు. జరిగిందన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు వార్షిక ఆదాయం రూ.1.20 లక్షలు పరిమితి, పట్టణ ప్రాంతాలలో నివసించే బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు వార్షిక ఆదాయం రూ.1.44 లక్షలు పరిమితి ప్రాతి పదికగా తీసుకుని వారి కుటుంబాల పిల్లలు అర్హులుగా నిర్ణయించినట్టు తెలిపారు. ఈ అర్హతలు కలిగిన విద్యార్థుల తల్లి దండ్రులు నివసించే ప్రాంతానికి ఒక కిలో మీటరు నుండి 3 కిలోమీటర్ల దూరంలో గల ప్రైవేట్ పాఠశాలల్లో 2023-24విద్య సంవత్స రంలో ఒకటవ తరగతిలో ప్రవేశం కొరకు ఆన్‌లైన్‌లో http://cse.ap.gov.in విద్యాశాఖ వెబ్సైట్ ద్వారా స్టూడెంట్ రిజిస్ట్రేషన్ విండోలో దరఖాస్తు చేసుకోవచ్చున న్నారు. పూర్తి వివరాలకు దగ్గరలో ఉన్న గ్రామ, వార్డ్ సచివాలయం, ఎంఇఒ కార్యాలయంలో సంప్రదించాలని ఎంఈఒ శివరామ కృష్ణయ్య తెలిపారు.

యానిమేటర్లపై చర్యలు కోరుతూ ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

14 మహిళా డ్వాక్రా గ్రూపులను 14 లక్షలు రుణం ఇప్పించినట్టు నటిస్తూ కోటి రూపాయల వరకు ఏలేశ్వరం యూనియన్ బ్యాంకులో రుణం తీసుకున్నట్లు దళిత మహిళలను మోసం చేసిన డ్వాక్రా యాన్వేటర్లు సుంకర దుర్గ, మొగుడా రమణమ్మ, నాగం నాగలక్ష్మి అప్పటి బ్యాంక్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ నగర పంచాయతీ ఉద్యోగి రామోజీ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాకినాడ ధర్నా చౌక్ వద్ద సిపిఐ ఎంఎల్‌వినోద్ మిశ్రా నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. వినోద్ మిశ్రా, కోసిరెడ్డి గణేశ్వరరావులు మాట్లాడుతూ బ్యాంకుల నుండి, ప్రత్తిపాడు కోర్టు నుండి నోటీసులు వచ్చిన తర్వాత బ్యాంకులో సుమారు కోటి రూపాయల వరకు 14 గ్రూపుల దగ్గర నుండి దోపిడీ చేసిన విషయం బయటపడినా, సుంకర దుర్గ అనే మహిళను ఈవిషయంపై అడిగిన దళిత మహిళలను నాకు వైసిపి నాయకులు అండదండలు ఉన్నాయంటూ కులం పేరుతో దూషించిన దుర్గపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి, సొమ్ములు కాజేసిన అందరిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలను మోసం చేసిన బ్యాంక్ అధికారుల పైన, డ్వాక్రా యాన్వేటర్ల పైన తగు చర్యలు తీసుకుని దళిత మహిళలకు న్యాయం చేయాలని కోరారు. వినోద్ మిశ్రా అనుబంధ ఏపీ మహిళా సంఘం రాష్ట్ర నాయకులు గండేటి నాగమణి, కాపారపు శాంతి కుమారి మసిరపు సుంకరమ్మ కారింగి మంగా తుమ్మ సత్యవేణి రాచెల్లి సత్యవతి గంపల రాజులమ్మ అంతిరెడ్డి ఏసమ్మ రాచర్ల అప్పల నరసమ్మ, పెదపూడి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

ఉప్పలగుప్తం మండలం, చినగడవల్లి గ్రామానికి చెందిన పులుసుగంటి దివాకర్, S/o. లక్ష్మణరావుకు చెందిన పాస్ పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. M2764477. పాస్ పోర్టు జిరాక్స్ నిమిత్తం ఉప్పలగుప్తం వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్సుకు అందజేయగలరు.

పులుసుగంటి దివాకర్
S/o. లక్ష్మణరావు
చినగడవల్లి గ్రామం, ఉప్పలగుప్తం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9553180153

ప్రకటన

నేను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల ప్రతినిధుల నుండి ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ సభ్యునిగా యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసియున్నాను. నాపై ఈ క్రింది కేసులు అమలాపురం కోర్టు పరిధిలో నమోదు అయ్యి ఉన్నవి.

1) Cr. No.459/2017(CC 2089/2022)
U/S 341,188, 290, 506, 143 IPC
AJFCM, Court, Amalapuram Town PS

2) Cr.No.117/2022(CC 74/2023)
U/S 341, 186, 355, 506, R/w 34 IPC
AJFCM, Court Amalapuram Town PS

కావున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
అమలాపురం, ది.06-03-2023

ఇట్లు:
కుడుపూడి సూర్యనారాయణరావు
అమలాపురం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ప్రకటన

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల ప్రతినిధుల నుండి ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ సభ్యుని ఎన్నికకు సంబంధించి మా యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుడుపూడి సూర్యనారాయణరావు పోటీ చేసియున్నారు. అతనిపై ఈ కింది కేసులు అమలాపురం కోర్టు పరిధిలో నమోదు కాబడి ఉన్నవి.

1) Cr.No.459/2017(CC 2089/2022)
U/S 341,188, 290, 506, 143 IPC
AJFCM, Court, Amalapuram Town PS

2) Cr.No.117/2022(CC 74/2023)
U/S 341,186,355, 506, R/w 34 IPC
AJFCM, Court Amalapuram Town PS

కావున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
ముమ్మిడివరం, ది.06-03-2023

ఇట్లు: **పొన్నాడ వెంకట సతీష్‌కుమార్**
జిల్లా పార్టీ అధ్యక్షులు, వైఎస్ఆర్‌సిపి పార్టీ
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

మహారాజశ్రీ 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. 606/2021

Between:
Smt. Pinagadi Satya Manga Devi, W/o. Bala Murali Krishna, Hindu, aged 35 years, resident of 9-156/3, Jangala Colony Road, Kolamuru Sivaru, Konthamuru, Rajamahendravaram Rural Mandal, RJCJ. ...వాది
AND
Mallipudi Venkateswarlu and Others ...Respondents
Nadimpalli Sri Rama Varma, S/o. Sri Rama Raju, Hindu, aged 51 years, resident of Undi Village, Undi Mandal, West Godavari District. ...2వ ప్రతివాది

పై నంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 15-03-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మద్దూరి సాయిభాస్కర్ శంకర్
రాజమండ్రి అడ్వకేట్
06-03-2023 రాజమండ్రి

మహారాజశ్రీ 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. 278/2021, O.S. 606/2021

Between:
Smt. Pinagadi Satya Manga Devi, W/o. Bala Murali Krishna, Hindu, aged 35 years, resident of 9-156/3, Jangala Colony Road, Kolamuru Sivaru, Konthamuru, Rajamahendravaram Rural Mandal, RJCJ. ...పిటీషనర్/వాది
AND
Mallipudi Venkateswarlu and Others ...Respondents
Nadimpalli Sri Rama Varma, S/o. Sri Rama Raju, Hindu, aged 51 years, resident of Undi Village, Undi Mandal, West Godavari District. ...2వ రెస్పాండెంటు/ప్రతివాది

పై నంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 15-03-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మద్దూరి సాయిభాస్కర్ శంకర్
రాజమండ్రి అడ్వకేట్
06-03-2023 రాజమండ్రి

కోర్టు ప్రకటన

మహారాజశ్రీ ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 60/2022

Between:
The Bank of Baroda, Muramalla Branch, Rep. by its Senior Manager ...Plaintiff
AND
Sri Gorrela Siva Shankar and Others ...Defendants
1. Sri. Gorrela Siva Shankar, S/o. Satyanarayana, Hindu, age 40 years, Agriculture, D.No. 2-26/A, Gadilanka (V), Mummidivaram Mandal, Dr. B.R.A.Konaseema Dt., Mummidivaram DMC.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాదికి దావా సమనులు పేపరు ప్రకటన ద్వారా అమలుకు గాను ది. 15-03-2023వ సం॥న వాయిదా అయియున్నది. కనుక పై నెంబరు దావాలో 1వ ప్రతివాది వాయిదాకు ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయతు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియపర్చ వలయును. లేనియెడల 1వ ప్రతివాది పరోక్షమున తీర్మానించబడును.

వంక రామకృష్ణ విద్యాశంకరం
అమలాపురం వాది తరపు ప్లీడరు
06-3-2023 అమలాపురం

మహారాజశ్రీ 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 279/2021

Between:
Smt. Pinagadi Satya Manga Devi, W/o. Bala Murali Krishna, Hindu, aged 35 years, resident of 9-156/3, Jangala Colony Road, Kolamuru Sivaru, Konthamuru, Rajamahendravaram Rural Mandal, RJCJ. ...పిటీషనర్
AND
Mallipudi Venkateswarlu and Others ...Respondents
Nadimpalli Sri Rama Varma, S/o. Sri Rama Raju, Hindu, aged 51 years, resident of Undi Village, Undi Mandal, West Godavari District. ...2వ రెస్పాండెంటు

పై నంబరు I.A. లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 15-03-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మద్దూరి సాయిభాస్కర్ శంకర్
రాజమండ్రి అడ్వకేట్
06-03-2023 రాజమండ్రి

పురపాలక సంఘ కార్యాలయం - నిడదవోలు

File No. NDDULB-RTL0GB(RES)/1/2023-JA(A1)-NDD-EG, Date: 04-03-2023

రెండవ బహిరంగ వేలం నోటీసు

2023-2024 ఆర్థిక సంవత్సరంనకు అనగా తేది.01-04-2023 నుండి తేది.31-03-2024 వరకు నిడదవోలు పురపాలక సంఘంనకు సంబంధించిన ఈ దిగువ తెలిపిన వాటి యందు ఆశీలు వసూలు చేసుకొనుట మరియు ఫలసాయం కోసుకొను మొదలగు గుత్త హక్కులకు తేది.15-03-2023 ఉదయం 11:00 గం॥లకు పురపాలకసంఘ కార్యాలయం నందు కమీషనర్ వారిచే గాని వారి అనుమతి పొందిన మరొక అధికారి వారిచే గాని బహిరంగ వేలంలు నిర్వహించబడును. ఏకారణం తెలపకయే వేలంలను వాయిదా వేయుటకు లేదా రద్దుపరుచుటకు కమీషనర్ వారికి పూర్తి అధికారం కలదు. కావున బహిరంగ వేలంలో పాల్గొనువారు నెం.4 తేది.13-02-2023 గల గెజిట్‌లోని షరతులు రేట్లు చూచుకొని పాటదారులు బహిరంగ వేలంలో పాల్గొనవలెను. మరియు ఆసక్తిగల వారు ధరావత్తులు చెల్లించి రసీదులను మరియు సాల్వెన్సీ, ఇంటి దస్తావేజు, ఈ.సి. మరియు వాల్యుషన్ సర్టిఫికెట్‌ను ముందుగా దాఖలు పరచవలెను. గుత్తదారుడు వారపు సంత, రోడ్ మార్జిన్ మరియు రోజు వారి మార్కెట్ నందు గుత్తహక్కుకు జరుగు పాట మొత్తంనకు స్వైపింగ్ చార్జిస్ మరియు వాటి మొత్తం పై 18% జి.ఎస్.టి. అదనం.

వ. నెం.	పాట వివరం	ప్రథమ ధరావత్తు రూ.	సాల్వేన్సీ మొత్తం రూ.	స్టాంప్ డూటీ ప్రథమ ధరావత్తు రూ.
1	వారపు సంత, రోడ్ మార్జిన్ మరియు రోజువారి మార్కెట్ నందు ఆశీలు వసూలు చేసుకొనుట	2,00,000/-	5,00,000/-	50,000/-
2	గొర్రెలు, మేకలు మరియు కోళ్ళు వధించినందుకు రుసుములు వసూలు చేసుకొనుట	10,000/-	25,000/-	1,000/-
3	కొబ్బరి చెట్లు కాయలు, తాటి చెట్లు ఆకులు కాయలు కోసుకొనే హక్కు	5,000/-	15,000/-	1,000/-
4	పచ్చగడ్డి కోసుకొనే హక్కు (స్వీపర్స్ కాలనీ, కంపోస్టు స్థలంలో మరియు ఉద్యోగస్తులు కాలనీలో)	5,000/-	15,000/-	1,000/-

కావున ఇతర వివరములు కార్యాలయం పని చేయు వేళలందు రెవిన్యూ విభాగం నందు సంప్రదించవచ్చును.

సం/- **కమీషనర్**, నిడదవోలు పురపాలక సంఘం

మహారాజశ్రీ మోటార్ సైకిల్ యాక్సిడెంట్స్ క్లైమ్ ట్రిబునల్ 12వ అదనపు జిల్లా జడ్జి పిఠాపురం వారి కోర్టులో

M.V.O.P. No. 3/2022

Between:
వాజిరెడ్డి శ్రీ గణేష్ ధర్మ ...పిటీషనర్
మరియు
నాయుడు పట్టాభి మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

టు: రెస్పాండెంట్ నెం. 2:
సుంకర సీతారామమ్మ, W/o. వెంకటరావు,
హిందూ, వయస్సు 45 సం॥లు,
ఓనర్ ఆటో రిక్షా నెం. AP05 TD 5327
డో.నెం. 6-166, మెయిన్ రోడ్,
చిత్రాడ గ్రామం, పిఠాపురం మండలం,
పిఠాపురం జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు పరిధి.

నోటీసు

పై నెంబరు గల మోటారు యాక్సిడెంట్ పరిహారము నిమిత్తం పిటీషనర్ దాఖలు చేసుకున్న పిటీషన్‌లో మీరు 2వ ప్రతివాదిగా ఉన్నారు. ఈ పై నెంబరు గల పిటీషన్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై నెంబరు గల పిటీషన్ ది. 14-03-2023వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజు ఉదయం గం. 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్‌లో మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
॥ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీచేయబడిన నోటీసు॥

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.06-03-2023 పిఠాపురం. సెల్: 9848006149

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 560/2022
I.A. No. 561/2022
O.S. No. 224/2022

Between:
1. కొరారు వరలక్ష్మి, భర్త: గుర్రాజు, డోర్ నెం. 4-6-10, టీచర్స్ కాలనీ, కొవ్వూరు, కొవ్వూరు (మం), తూ॥గో॥జిల్లా.
-పిటీషనర్/పిటీషనర్/వాది
మరియు
1. శ్రీమతి పెనుగొండ విజయలక్ష్మి మరియు 4గురు
-రెస్పాండెంట్లు/రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు:
2 టు 4 రెస్పాండెంట్లు:
2. శ్రీమతి పెనుగొండ నాగమణి, భర్త: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
3. మాస్టర్ పెనుగొండ మౌళి కృష్ణ, తండ్రి: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
4. కుమారి పెనుగొండ జగదీశ్వరి, తండ్రి: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.

3, 4 రెస్పాండెంట్లు/ప్రతివాదులు మైనర్లు అయినందున సంరక్షకురాలు/ తల్లి 2వ రెస్పాండెంటు/ 2వ ప్రతివాది

పై నెంబరు ప్రోనోటు దావా ఓ.యస్. నెం. 224/2022 నందు మరియు దావాలో దాఖలు చేసిన అటాచ్‌మెంటు పిటీషన్ ఐ.ఏ. నెం. 560/2022 నందు మరియు గార్డియన్ పిటీషన్ ఐ.ఏ. నెం. 561/2022 నందు 2 టు 4 రెస్పాండెంట్లు/ ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు/ నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి పంపించుచున్నందున సమన్లు/ నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున ది. 14-03-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయియున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 14-03-2023

యన్.వి.రమణ
పిటీషనర్/వాది తరుపు న్యాయవాది
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:04-3-23 సెల్:9848544536

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 562/2022
I.A. No. 563/2022
O.S. No. 227/2022

Between:
1. కొరారు గుర్రాజు, తండ్రి: రత్తయ్య, డోర్ నెం. 4-6-10, టీచర్స్ కాలనీ, కొవ్వూరు, కొవ్వూరు (మం), తూ॥గో॥జిల్లా.
-పిటీషనర్/పిటీషనర్/వాది
మరియు
1. శ్రీమతి పెనుగొండ విజయలక్ష్మి మరియు 4గురు
-రెస్పాండెంట్లు/రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు:
2 టు 4 రెస్పాండెంట్లు:
2. శ్రీమతి పెనుగొండ నాగమణి, భర్త: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
3. మాస్టర్ పెనుగొండ మౌళి కృష్ణ, తండ్రి: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
4. కుమారి పెనుగొండ జగదీశ్వరి, తండ్రి: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.

3, 4 రెస్పాండెంట్లు/ప్రతివాదులు మైనర్లు అయినందున సంరక్షకురాలు/ తల్లి 2వ రెస్పాండెంటు/ 2వ ప్రతివాది

పై నెంబరు ప్రోనోటు దావా ఓ.యస్. నెం. 227/2022 నందు మరియు దావాలో దాఖలు చేసిన అటాచ్‌మెంటు పిటీషన్ ఐ.ఏ. నెం. 562/2022 నందు మరియు గార్డియన్ పిటీషన్ ఐ.ఏ. నెం. 563/2022 నందు 2 టు 4 రెస్పాండెంట్లు/ ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు/ నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి పంపించుచున్నందున సమన్లు/ నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున ది. 14-03-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయియున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 14-03-2023

యన్.వి.రమణ
పిటీషనర్/వాది తరుపు న్యాయవాది
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:04-3-23 సెల్:9848544536